# అవసరమైన కూడళ్లలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు

## ఆకుతోట, యూకో నగర్‌లలో పర్యటించిన కమిషనర్ సూర్యతేజ



2లో

నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం | 17 ఏప్రిల్ 2025 | పేజీలు 8

- ధాన్యం అమ్మిన 24 గంటలలో అన్నదాతల అకౌంట్లలో డబ్బులు వేశాం
- 13 ఏళ్ళ షుగర్ ఫ్యాక్టరీ సమస్యకు పరిష్కారం సాధించాం
- ఐదేళ్లుగా తట్టెడు మట్టి వేయని గ్రామీణ రోడ్ల రూపు రేఖలు మార్చాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

# అభివృద్ధే అజెండాగా.. చంద్రబాబు పాలన





నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోవూరు గ్రామాభివృద్ధి కోసం రూ.2 కోట్లకు పైగా నిధులు వెచ్చించామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా కోవూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన కైలాసభూమి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. కోనేటి కయ్యులు ప్రాంతంలో 8, 9 వార్డులలో పర్య టించిన ఆమె ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. కోనేటి కయ్యుల ప్రాంతంలో శిథిలావస్థకు చేరిన ఆయుర్వేద ఆసుపత్రి పునర్నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. తుప్పు పట్టి ఉన్న ఇనుప ఎలక్ట్రికల్ స్తంభాల స్థానంలో కొత్తగా సిమెంట్ స్తంభాలు వేయిస్తానన్నారు. 13 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కోవూరు షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల సమస్యకు త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గ రైతులు సహకార కేంద్రాల ద్వారా అత్యధిక ధాన్యం విక్రయించి రికార్డు సృష్టించారన్నారు. గతమెన్నడూ లేని విధంగా ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో అన్నదాతల అకౌంట్లో డబ్బులు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో రైతన్నలు సంతోషంగా ఉన్నార న్నారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాక, బడి ఈడు పిల్లలున్న ప్రతి తల్లి అకౌంట్లో తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు జమ చేస్తామన్నారు. -మిగతా 2లో





# మ్రోగనున్న ఎన్నికల నగారా !



'కావ్య' ఇంటింటా పాదయాత్ర

కావలి, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల మోత మోగనున్నట్లు ఎన్నికల కమిషనర్ నీలం సాన్ని ఈ మధ్యకాలంలో అధికారులకు సూచనలు చేశారు. పంచాయతీరాజ్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర.. స్వర్గీయ గ్రంధి యానాశెట్టి కాంస్య విగ్రహానికి ప్రారంభోత్సవానికి కావలి పట్టణానికి విచ్చేసి సభలో మాట్లాడుతూ.. కావలి పట్టణంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఉన్న 40 వార్డులు పూర్తిగా క్లీన్ స్వీప్ చేయాలని తెలపడం విశేషం. అలాగే మున్సిపల్ ఎన్నికల వేడి అప్పుడే కావలి పట్టణంలో రాసుకుంది. ఈ మధ్యకాలంలోనే ప్రతి 50 మంది ఓటర్లకు ఇద్దరు టీడీపీ సభ్యులను నియమించుకోవడం, మున్సిపల్ ఎన్నికలపై టీడీపీ ముందడుగు వేసినట్టు విశ్లేషకుల అంచనా. అలాగే కావలి పట్టణంలో ఈ వార్త సంచలనంగా మారింది. మున్సిపల్ ఎన్నికల భారం ఒక ఎమ్మెల్యే మాత్రమే వహించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎందుకంటే వార్డుల్లో బలమైన నేతలు వెతికి చూస్తే.. సగం వార్డుల్లో కూడా సరైన వ్యక్తులు పార్టీకి లేకుండా ఉండడం కనిపిస్తున్నారు. పైగా కృష్ణారెడ్డి ఏమైనా చేసి -మిగతా 2లో

# నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ బదిలీ



నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ మల్లవరపు సూర్యతేజను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్, ఇన్చార్జి నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా ఉన్న మల్లవరపు సూర్యతేజను ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. దీంతో నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్‌గా, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎవరినీ నియమించలేదు.

# నేడు జెడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం



నూతన జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్ ఏడవ స్థాయి సంఘ సమావేశాలు జరుగుతాయని జెడ్పీ సీఈఓ విద్యారమ తెలిపారు. వివరాలు 07లో


# అవసరమైన కూడళ్ళలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు

## నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన మార్గాల్లో అవసరమైనచోట సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి పాదచారులు, వాహనదారులకు రాత్రివేళల్లో అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ ఆకుతోట, యూకో నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ప్రాంతాలవారీగా విధులను కేటాయించి వీధులను శుభ్రం చేయడం, డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలో హైవే మార్గం నుంచి స్థానిక కళ్యాణ మండపం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనధికార లేఔట్లపై ప్రజలు అవగాహన పెంచుకొని ఆర్థిక నష్టం చేకూరకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ సూచించారు. అనుమతులు లేని భవన నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి పిల్లర్ల దశలోనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక రామ్మూర్తి నగర్ ప్రాంతంలో గుజరాత్ రాష్ట్రం నుంచి తెప్పించిన ఫోర్ ఇన్ వన్ రీసైక్లర్ వాహన పనితీరును కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బురద జల్లే పద్ధతులు మానుకోండి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం టిడిపి నాయకుడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు చిలకపాటి వెంకటేశ్వర్లు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కొందరు పెయిడ్ వ్యక్తులకు డబ్బులు ఇచ్చి సోషల్ మీడియాలో టిడిపి నాయకులపై పిచ్చి రాతలు రాయిస్తూ ఆయనకు నచ్చని వ్యక్తులపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాల కృషి చేస్తున్నాడని అలాంటి వ్యక్తిని విమర్శించడం సరైన పద్ధతి కాదన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని దగదర్తి ఎయిర్పోర్ట్ భూములలో కావలి రుద్రకోటలో బోగోలు మండలం తిప్ప గ్రామంలో అక్రమ గ్రావెల్ మాఫియా చేసింది ఎవరో అందరికీ తెలుసని, మీరు చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై బురద చల్లడం సబబు కాదని హెచ్చరించారు. టిడిపికి చెందిన నాయకులను గత ప్రభుత్వంలో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన ఘనత మీదన్నారు. మీ నాయకుడు మీరు చేసిన అన్యాయాలకు గుణపాఠంగా ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలు ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డికి 30 వేల మెజారిటీ ప్రజలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తుందని సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం తప్పక అమలు చేస్తారని, తొందర పడవద్దన్నారు. కార్యక్రమంలో గోచిపాతల సంజయ్, బోగిరి ప్రభాకర్, సుభాని బాషా, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోగనున్న ఎన్నికల నగారా ! రానున్న ముందస్తు ఎన్నికలకు సంకేతమా !

*(మొదటి పేజీ తరువాయి)*

ఏకగ్రీవాలు చేస్తారని టీడీపీ నేతలు బహిరంగంగానే చర్చించుకోవడం విశేషం. కావ్య కృష్ణారెడ్డి పట్టణంలో ఉన్న మంచిపేరు పోగొట్టుకుంటారా.. లేక వార్డులో మంచి చేసే వ్యక్తుల్ని గెలిపించుకుంటారా.. అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ చేసిన దౌర్జన్య కాండ, అరాచకం చేసి ప్రజల్లో వ్యతిరేకత పెంపొందించుకుంది. కూటమి ప్రభుత్వం జూన్లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మరి ఏ దారి ఎంచుకుంటుందో ప్రజలు ఎదురు చూడాల్సిందే. పట్టణ ప్రజలు సామాన్యంగా రౌడీయిజం, దౌర్జన్యాలు సహించరు. కావలి పట్టణం ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవిస్తుంటారు. అసాంఘిక కార్యకలాపాలు అసలు ఇష్టపడరు. అలాగే ఉద్యోగస్తులు ఎక్కువగా పట్టణాల్లో నివసిస్తున్నారు. రాజకీయాల్లో బెదిరింపులు, రౌడీయిజం వైసీపీ హయాంలో షాడో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన అరాచకం అలాంటి ఇలాంటి రాజకీయం కాదని, తెలుగు దేశం పార్టీలో కూడా ఇటువంటి జరగడానికి మరి అవకాశం ఉందా.. లేదా.. అని ప్రజల్లో ప్రశ్నగానే మిగిలిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత మంది టీడీపీ నేతలు రౌడీయిజం, పోలీస్ స్టేషన్లో పంచాయతీలు.. ఎమ్మెల్యే కావ్యకి తెలియకుండానే చేయడం గమనించదగ్గ విషయం. ఇంకా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. మున్సిపల్ ఎలక్షన్లో 40 వార్డులు ఎమ్మెల్యే స్వీప్ చేయబోతున్నారని కావలి పట్టణ ప్రజల్లో చర్చ జోరుగా సాగుతుంది. ఒక్కో వార్డులో సుమారు 3 వేల మంది ఓటర్లు ఉండడం, రిజర్వు వార్డులో కూడా ఎన్నికల ఖర్చు భారీగానే ఉండనుంది. ఒక్కోవార్డుకు 30 నుంచి 40 లక్షల వరకు ఎన్నికల ఖర్చులు, కనీసం సగమైనా ప్రస్తుత ఎమ్మెల్యే ఇస్తారని కొందరు టీడీపీ నేతల ఆశావాహం. స్థానిక వైసీపీ నేతలు మాత్రం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఇంట్లో జరిగిన సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపై చిన్న బైట్ మాత్రమే జరిగిందని, రివ్యూ మీటింగ్ త్వరలో నిర్వహించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్‌డిఏ ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలాగైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించవచ్చనే ధీమాతో ఉన్నట్లు సమాచారం. అసలు మున్సిపల్ ఎన్నికల్లో నిలబడే వారు ఎంత మంది సంసిద్ధంగా ఉన్నారని చర్చ కూడా వైసీపీ నాయకుల్లో ఉంది. వైసీపీ అనుబంధ విభాగాల సభ్యులు నియమించుకోవడం ద్వారా కొంత ముందుకు పార్టీని నడిపించడం జరిగిందని, మహేంద్ర, యాదగిరి లాంటివారు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకొని పోటీ చేయవచ్చని కావలిలో పుకార్లు షికారులు చేస్తున్నాయి. కూటమిలో బిజెపి, జనసేనకు ఎన్ని సీట్లు ఇచ్చేదనేది కొంచెం అయోమయ పరిస్థితి ఉంది. బిజెపి, జనసేనలకు కలిపి రెండు సీట్లు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. జనసేన వైపు ఆర్థికంగా, బలమైన నేతల కోసం జనసేన ఇన్చార్జి అలహరి సుధాకర్ అన్వేషణ చేయడం జరుగుతుంది. జిల్లాలో జరిగే తొలి మున్సిపల్ ఎన్నికల కావడంతో జిల్లా అధ్యక్షుడు కాకానికి మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డికి ఈ ఎన్నికలు సవాల్ కానున్నాయి. ఇద్దరు ఆర్థికంగా బలమైన వ్యక్తులు కావడంతో కృష్ణారెడ్డి ప్రతాపరెడ్డి మధ్య మున్సిపల్ భీకర పోరు ఆసక్తిగా మారనున్నట్లు సమాచారం. బీదా రవిచంద్ర కావలి మున్సిపల్ రాజకీయాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండడంతో తను కూడా పూర్తిస్థాయిలో ఈ రాజకీయాల్లో పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కృష్ణారెడ్డి ముస్లింలకు 5 సీట్లు, కాపులకు 5 సీట్లు అని ప్రకటించారు. కేటాయింపులు పెద్ద సమస్యగా మారే అవకాశం కూడా ఉండొచ్చని విశ్లేషకులు అంచనా. కావ్య కృష్ణారెడ్డి 2029 ఎన్నికల పట్టణంలోని తన సొంత టీమ్‌ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నంలో పాత కాపులు చాలా మందికి అవకాశం కూడా లేకపోలేదు. ఇక చైర్మన్ పదవి విషయంలో టిడిపికి తప్పని తిప్పలు అని భావిస్తున్నారు. మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ అలేఖ్య, గుంటుపల్లి శ్రీదేవి మధ్య చైర్మన్ పోరు రసవత్తరంగా మారునున్నట్లు సమాచారం. మలిశెట్టికి బీద రవిచంద్ర ఆశీసులు పుష్కలంగా ఉండడంతో టిడిపిలో సీనియర్ అనే పేరు ఉంది. అసలు ఈ గొడవ ఎందుకు అనుకుంటే చైర్మన్ బీసీకైతే యాదవ సామాజిక వర్గానికి లేదా ఎస్సీకి చేసి ఫుల్‌స్టాప్ పెట్టే అవకాశం కూడా లేకపోలేదు. ఏదేమైనా అపర చాణిక్యుడు ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర చేసిన వ్యాఖ్యలతో కావలి మున్సిపల్ రాజకీయం వేడెక్కింది. కావలి ప్రజల్లో మున్సిపల్ ఎన్నికల రాజకీయ రంగు పులుముకుంటుంది.

## అభివృద్ధే అజెండాగా చంద్రబాబు పాలన



*(మొదటి పేజీ తరువాయి)*

వేట విరామం సందర్భంగా మత్స్యకారులకు 20 వేల ఆర్థిక సహాయం ప్రకటించి ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కోవూరు పంచాయతీ రాజ్ ఏఈ శ్రీనివాసులు, తహసిల్దార్ నిర్మలానంద బాబా, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఎంపీపీ పార్వతి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, స్థానిక నాయకులు గాదిరాజు అశోక్, బాల రవి, పిచ్చుక మధు, తిరుమూరు అశోక్ రెడ్డి, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులతో నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి రాష్ట్ర వైసిపి అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసిపి నాయకులు బుధవారం సాయంత్రం మార్యదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి రాష్ట్ర వైసిపి అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా.. నెల్లూరులోని వారి నివాసంలో 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, 29వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్, జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు (ఆర్ఎస్ఆర్), రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోతురాజు చంద్రశేఖర్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎంప్లాయస్ అండ్ పెన్షనర్స్ విభాగ అధ్యక్షుడు కనకట్ల మోహన్‌రావు ముదిరాజ్, మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, మల్లికార్జున, బాబురావు, మురళి యాదవ్, లక్ష్మీనారాయణ, రంజిత్, నరసింహారెడ్డి, జాకీర్ హుస్సేన్, ముజాఫర్, సుధీర్, అలిమ్, బాబు, పెంచలయ్య, జిలాని, బాబు, ఇలియాజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

## శోభాయమానంగా శ్రీరాముని పుష్పయాగం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వెలిసిన శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో బుధవారం ఉదయం 7.30 గంటలకు రాముల వారికి ఉక్తహోమములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం పుష్పయాగం నిర్వహించారు. సాయంత్రం హారతి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారని ఆలయ అర్చకులు తెలిపారు. ఉభయకర్తలుగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు వ్యవహరించారు.

పేదలు అడ్డగించుకున్న భూములను..

# గద్దల తన్నుకు పోతున్న మైనింగ్ మాఫియా?



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉటుకూరు దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, దళితుల భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని, సర్వే నెం 359, 356 నందు గల ప్రభుత్వ భూముల ఆక్రమణలను జిల్లా సర్వేయరు ద్వారా సర్వే చేయాలనీ, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సైదాపురం మండలం, ఉటుకూరు గ్రామ దళితులు బుధవారం సైదాపురం తహశీల్దారు వారి కార్యాలయం వద్ద నిరవధిక ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి తహశీల్దారు గారికి వినతి పత్రం సమర్పించారు. ఆ సందర్భంగా జరిగిన నిరవధిక ధర్నాను ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.పి పోలయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలో దళితులపై అక్రమ కేసులు, పోలీసుల వేదింపులు, భూ ఆక్రమణలు అధికార పార్టీ అండదండలతో ఏదేచ్ఛగా కొనసాగుతున్న వాటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ నేపధ్యంలో ఉటుకూరు గ్రామములో వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం. 359-పి1లో 60ఎకరాలు ప్రభుత్వ భూమిని మైనింగ్ లీజుకు కొరకు అప్లై చేసుకున్నారన్నారు. ఇంకా ఈసీ కుడా పెండింగ్‌లో వుందన్నారు. ఈ క్రమంలో అదే సర్వే నెం. 359-పి2లో 50ఎకరాలు ప్రభుత్వ భూమిని దళితులు ఆక్రమించి చదును చేసి వ్యవసాయం చేసుకొనే క్రమంలో మైనింగ్ మాఫియా పోలీసులు ద్వారా తీవ్రమైన వత్తిడి చేసి దళితులపై అక్రమ కేసులు పెట్టించారన్నారు. మరోవైపున దళితుల ఆక్రమంలో వున్న ప్రభుత్వ భూముల పై సైదాపురం తహశీల్దారు వారు మైనింగ్ మాఫియకు తలొగ్గి దళితుల అధీనంలో వున్న ప్రభుత్వ భూమి పై నిషేధ బోర్డులు పెట్టారన్నారు. కానీ అదే సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిలో భూస్వాములు, పెత్తందారుల అక్రమంగా 10 ఎకరముల చొప్పున ఆక్రమణ చేసి వ్యవసాయం చేస్తుంటే ఆ భూముల పై నిషేధ బోర్డులు గానీ కేసులు గానీ పెట్టలేదన్నారు. వెంటనే జిల్లా కలెక్టరు స్పందించి దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, దళితుల భూములకు యాజమాన్య హక్కు కల్పించాలని, సర్వే నెం 359, 356 నందు గల ప్రభుత్వ భూముల ఆక్రమణలను జిల్లా సర్వేయరు ద్వారా సర్వే చేయాలనీ, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరవధిక ధర్నా కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బి. మమత, సంపూర్ణమ్మ, వెంకటరమణమ్మ, ఎ.నాగమణి, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నాయకులు ఎ.హరిబాబు, పి.కోటయ్య, పి.శ్రీను, చంటి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ మాఫియాతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు

దళితులపై అక్రమ కేసులు ఎత్తివేయండి

# పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు అత్యంత శ్రేష్టం



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పరమశ్రేష్టమని, అందరూ తగిన అవగాహనతో పోషకవిలువల ఆహారం తీసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. పోషణ్‌పక్వాడ్‌లో భాగంగా బుధవారం ఆత్మకూరు మండలం దేపూరు ఎస్‌సికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో పౌష్టికాహార పక్షోత్సవాల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన సదస్సులో నాగేశ్వరమ్మ ప్రసంగించారు. పౌష్టికాహారం గర్భిణీలు, బాలింతలకు అత్యంతావశ్యకమని, అందుకే ప్రభుత్వం పౌష్టికాహారం, పాలు, కోడిగుడ్లు, బాలామృతం తదితరాలను అందిస్తుందని తెలిపారు. దాంతోపాటు తమకు అందుబాటులో లభించే వివిధ పోషకవిలువల ఆహారాన్ని కూడా తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని, రక్తహీనత సమస్య తలెత్తబోదని ఆమె పేర్కొన్నారు. ఈఅంశాలపట్ల అందరికీ అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అవగాహన పెంపొందించుకోవాలని, పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని ఆమె కోరారు. 1000 రోజుల మాతాశిశుసంరక్షణా కార్యక్రమాన్ని తప్పకుండా అమలుచేయాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాలను లబ్దిదారులే తప్పకుండా వినియోగించుకోవాలని నాగేశ్వరమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.వెంకటసుబ్బమ్మ, బి.అమృత, ఎన్.అకమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చిరమనలో పోషహకార పక్షోత్సవాలు



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : ఏఎస్ పేట మండలం చిరమన గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకహార పక్షోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలింతలు, గర్భవతులు, చిన్నారులలో, పౌష్టిక ఆహారం లోపాన్ని నివారించడంపై 1000 రోజుల సంరక్షణ పై వివరించారు. అలాగే చిన్నారుల్లో పోషక ఆహారం, లోపం బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి అదనపు ఆహారాన్ని తీసుకునే విధానాన్ని తల్లులకు పలు సలహాలతో సూచించారు. ఈ కార్యక్రమంలో, గర్భవతులు బాలింతలు చిన్నారులు హెల్త్ సూపర్వైజర్ సలోమి అంగనవాడి కార్యకర్తలు పి.హేమ మాలిని, పద్మావతి, కామేశ్వరి, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలైన్‌కు భూములుకోల్పోయేవారికి త్వరలో పరిహారం : ఆర్డీఓ



రైతుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్డీవో పావని, తహశిల్దారు తదితరులు

ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం నిర్మాణంలో భూములు కోల్పయే రైతులకు త్వరలో ప్రభుత్వం నుండి నష్టపరిహారం లభిస్తుందని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గంలో భూములు కోల్పోయే ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం, మండలంలోని పమిడిపాడు, నబ్బీనగరం గ్రామాల రైతులతో బుధవారం నెల్లూరుపాళెంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో పావని ప్రసంగిస్తూ ఈగ్రామాలకు చెందిన 23మంది రైతులకు చెందిన భూములు రైల్వేలైన్ నిర్మాణానికి సేకరించేలా,అందుకు పరిహారం చెల్లించేలా 2018లో అవార్డ్ (నిర్ధారణ) జరిగిందని, అయితే ఇంకా నగదు చెల్లించనందున నాడు నిర్ణయించిన ధరలప్రకారం నగదుకు నేటివరకు వడ్డీ చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వడ్డీతోసహా రైతులకు లభించే నగదు వివరాలను వివరించారు. అందుకు రైతులు సమ్మతి తెలపాలని ఆర్డీవో కోరారు. తామంతా చర్చించుకొని నష్టపరిహారం, వడ్డీ చెల్లింపులకు సమ్మతి తెలిపి తమ బ్యాంకు ఖాతాలను అందజేస్తామని రైతులు ఆర్డీవోకు తెలిపారు. ఈసమావేశంలో ఆత్మకూరు తహశిల్దారు వి.సుధీర్ పాల్గొన్నారు. కాగా ఏఎస్‌పేటకు సంబంధించిన రైతులు కూడా ఈ సమావేశంలో పాల్గొనగా ఆ మండల తహసిల్దారు రామకృష్ణ కూడా పాల్గొన్నారు.


## మే17 నుండి శ్రీవారు వార్షిక బ్రహ్మోత్సవాలు



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితై దేవస్థానానికి సంబంధించి 2025 మే 17నుండి శ్రీవార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం సందర్భంగా బుధవారం ఉదయం దేవస్థాన సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు, పురోహితులు, వేదపండితులు ఆలయ ముఖమండపం వద్ద ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి స్థంభం ప్రతిష్టింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామి మందిరం 49వ వార్షికోత్సవాలు

- భక్తుల కొంగుబంగారమైన విరాజిల్లుతోన్న ప్రగతినగర్‌లోని కోదండరామస్వామి
- వార్షికోత్సవంలో భాగంగా తొమ్మిదిరోజుల పాటు విశేష పూజ కార్యక్రమాలు
- పూజ కార్యక్రమాలను పర్యవేక్షించి ఏర్పాట్లను చేపట్టిన మందిర కమిటీ నిర్వాహకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పొదలకూరు రోడ్డు, ప్రగతినగర్, 7వ వీధిలో వెలసి భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతోన్న కోదండరామస్వామి మందిరంలో 49వ వార్షికోత్సవ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయంలో వార్షికోత్సవాల్లో భాగంగా గడిచిన 9 రోజులుగా పలు రకాల పూజాకార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా ఈనెల 6వ తేదీ ఆదివారం అంకురార్పణతో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు, 7వ తేదీ శేషవాహనసేవ, 8న హనుమంతసేవ, 9న గరుడసేవ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. అనంతరం 10వ తేదీ గురువారం శ్రీ సీతారామ కళ్యాణం నేత్రానందంగా అశేష భక్తజనసందోహం నడుమ చేపట్టారు. విశేష పూజలు, కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా 11వ తేదీన వసంతోత్సవం, 12న పట్టాభిషేకం, 13న ఉంజలసేవ, 14న ఏకాంతసేవ చేపట్టారు. కోదండరామస్వామి మందిరం 49వ వార్షిక మహోత్సవం సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా 15వ తేదీ చివరి రోజు అత్యంత వైభవంగా, కన్నులపండువగా పూజ కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం భారీగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ దీప అలంకరణతో స్వామివారి ఉత్సవ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు చేపట్టారు. వార్షికోత్సవం సందర్భంగా కోదండరామస్వామి మందిరంగా అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ ప్రెసిడెంట్ కలవనబోయిన సుబ్బారావు, వైస్‌ప్రెసిడెంట్లు తూము మునికిషోర్, కోగిలి సురేష్, కోగిలి రమేష్‌రాజ్, సెక్రటరీ మక్కిన శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీలు తూము మునిశేఖర్, ఆరా విరేష్‌కుమార్, తూము మునివెంకట సూర్య, ట్రెజరర్ తూము మునింద్రతో పాటు ఆలయ సభ్యుల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. శ్రీ కోదండరామస్వామి మందిరం వార్షికోత్సవంలో పూజ కార్యక్రమాలు చేసిన ఉభయకర్తలకు, సహకరించిన భక్తులకు వారు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 9 రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో పలు రకాల పూజలు, అభిషేకాలు, విశేష కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు.

# అభాగ్యుడి దీనగాధకు స్పందించిన దాతలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అభాగ్యులకు ఆపన్న హస్తం అందిస్తూ సమాజ సేవలో విధులు నిర్వహిస్తూ, ప్రజాసేవలో నేను సైతం అంటూ ఉన్నదాంట్లో ఉడతా భక్తిగా అభాగ్యులకు ఆర్థిక సహాయం చేస్తూ ఆపద్బాంధవుడులా నిలుస్తున్నారూ దాతలు. వివరాలలోనికి వెళితే.. కలిగిరి మండలానికి చెందిన ఈ దాతల బృందం సమాజ సేవలో తరించాలని, సమాజ సేవలో పరితపించాలని వారి ఉద్దేశం. వారికి పేదలంటే మమకారం. అన్యాయం జరిగితే ఓర్చుకోని గుణం, అభాగ్యులకు ఆపద కలిగిందంటే కరిగిపోయే మనస్తత్వం, ఉన్నదాంట్లో పేదవారికి అభాగ్యులకు ఉడతా భక్తిగా ఆర్థిక సహాయం అందజేసి ఆ ఆనందంలో తరిస్తున్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అభాగ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబికేఆర్ ఎస్టి కాలనీకి చెందిన రావూరికిషోర్ విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. సుమారు 40శాతం శరీరం కాలిపోయింది. వైద్యం ఖర్చులకు డబ్బులు లేక మంచానికే పరిమితమై బాధను అనుభవిస్తున్నారు. విషయం తెలుసుకున్న దాతలు ఆయన ఎంత ఇచ్చారు నివాసానికి వెళ్లి అతని భార్య అంజలికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు దాంతోపాటు ఐదు జతల బట్టలు ఒక బియ్యపు బస్తా అంద చేశారు. తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఇది తెలిసిన సీనియర్ సిటిజనుల సైతం శభాష్ దాతలారా అంటున్నారు. దాతలు నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు మాల్యాద్రి గౌడ్ చిన్న గౌస్ పీర్ జిలాని జయకృష్ణ మహేష్ మస్తాన్ ఉన్నారు. భవిష్యత్తులో కూడా ఎవరికి ఎలాంటి ఆపద సంభవించిన లేదా అవసరం వచ్చిన వెంటనే స్పందిస్తామని వారు తెలిపారు.

## మడకశిర ఎమ్మెల్యేని కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజుని అనంతపురంలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మాలేపాటి సుబ్బానాయుడు కలిశారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై కొద్దిసేపు వారి ఇరువురు చర్చించుకున్నారు.

## ఆత్మకూరు మండల మీట్ 23న



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఈనెల 23వ తేదీ ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. మండలపరిషత్ అధ్యక్షుడు కేతా వేణు గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పారిశుధ్యం, త్రాగునీరు. వైద్య, ఆరోగ్యం, పంచాయతీరాజ్ పనులు, ఉపాధిహామీపథకం, ఐసిడిఎస్, గృహనిర్మాణ శాఖల కార్యకలాపాలపై సమీక్ష జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని జెడ్పిటిసి మెంబర్, ఉపమండలాధ్యక్షులు, అందరు ఎంపిటిసి మెంబర్లు, అందరు సర్పంచ్‌లు, అన్నిశాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరుకావాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు.

## వైసీపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగాసురేంద్ర



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం నరసాపురం గ్రామ నివాసి అయిన ఎందేటి సురేంద్రని వైయస్సార్‌సిపి ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియామకం అయ్యారు కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, వైసిపి రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి బట్టే పాటి నరేంద్ర రెడ్డి, ఏపీ డిఎల్‌డిఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్‌ల చేతుల మీదుగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను పరామర్శించిన సీఐటీయు, సీపీఎం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో ఈనెల 15న తెల్లవారుజామున బుచ్చిరెడ్డి పాళెం బాంబే రోడ్డు,రాఘవ రెడ్డి కాలనీ వద్దప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికులు కర్ర దశరామయ్య, యాదగిరిలను సీఐటీయు, సీపీఎం పార్టీ నాయకులు చల్లకొలుసు మల్లికార్జున రావు, పొతంశెట్టి శ్రీనివాసులు, 2వ వార్డు కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్ బుధవారం నెల్లూరు నారాయణ హాస్పిటల్ పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వీరు ఇరువురికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన అధికారులు, పాలకమండలి అభినందించారు. బాధితులకు వారి ఆరోగ్యం పూర్తిగా మెరుగయ్యే వరకు వారి వైద్యం ఖర్చులు, కుటుంబ పోషణను మున్సిపాలిటీవారే బరాయించాలని ఈ సందర్భంగా వారు కోరారు. నాయకుల వెంట షేక్ మునీర్ అహ్మద్, షేక్ ఖాదర్ భాషాలు వున్నారు.

## భవనానికి పేరు పెట్టి నడపాలని వినతి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** బుధవారం భారతీయ జనతా పార్టీ ఇందుకూరుపేట మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, ఎన్డీఏ కూటమి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలసి ఇందుకూరుపేట బిట్ -2 సచివాలయంకు స్థలం దానం చేసిన విషయం తెలియచేసి, స్థలం ఇచ్చినప్పుడు కైలాసం సుజాతమ్మ, సుబ్రహ్మణ్యంరెడ్డి భవనంను అను పేరుని పెట్టి నడపావలసిందిగా కోరివున్న విషయం తెలియజేశారు. సదరు విషయం పైఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనేతగుచర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకి కైలాసం శ్రీనివాసులు రెడ్డి కృతజ్ఞతలు తెలియయజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఇందుకూరుపేట మండలం టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, కూటమి వారు పాల్గొన్నారు.

# సోనియా, రాహుల్‌పై ఛార్జ్ షీట్ బనాయించడం అప్రజాస్వామికం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాహుల్, సోనియా పై బనాయించిన అక్రమ కేసులు, ఛార్జ్ సీటు అప్రజాస్వామ్యకం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ జగదీష్లు పేర్కొన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ, పీసీసీ పిలుపుమేరకు అదే విధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవ కుమార్ రెడ్డి ఆదేశాలతో మద్దూరు రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ జగదీష్లు ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో అందర్నీ భాగస్వాములు చేసేందుకు నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రారంభించిన జవహర్లాల్ నెహ్రూ పటేల్ గాంధీజీ, కాంగ్రెస్ కుటుంబాలు ఏర్పాటు చేస్తే, ఆ పత్రిక కుంటుపడే విధంగా కుట్రలు చేసి దాని ఆస్తులను 13 సంవత్సరాల తర్వాత ఈడి అటాచ్మెంట్ చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సంజయ్ అన్నారు. బిజెపి పార్టీ ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయడం, నాయకులను బ్లాక్ మెయిల్ చేస్తూ లొంగకపోతే కేసులు పెట్టడం ఈ పదేళ్లలో సర్వసాధారణమైందని, నకిలీ ప్రజాస్వామ్యం, మతతత్వ దేశంగా చేసేందుకు కుట్రలు పన్నుతున్నదని, చాలా పత్రికలు మీడియాలపై అక్రమ కేసులు బనాయిస్తుందని, ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తి హననంతోపాటు, వ్యక్తిగత, పార్టీ ప్రతిష్టలను దిగజార్చే విధంగా మోదీ సారథ్యంలో ప్రభుత్వం నడిపిస్తున్నారని, దేశంలో అసహనం, మత విభజన, నిరుద్యోగం, వక్ఫ్ బిల్లు, ట్రంప్ టారిఫ్ దారి మళ్లించేందుకు నకిలీ జాతి వాదాన్ని ప్రజలపై రుద్దుతున్నారని మద్దూరు రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఆర్థిక తుఫాను రాబోతుందని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే వారిపై కేసులు విధించారని, వారిపై ఉన్న కేసులు ఎత్తివేయాలని కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# చిన్న కార్యము పెద్ద ప్రయోజనం.. చలివేంద్రం ఏర్పాటు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మనం చేసే పని చిన్నదైనా దాని వల్ల కలిగే ప్రయోజనం గొప్పగా ఉంటుంది. ప్రస్తుతం వేసవితాపం ఎక్కువ కావడంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం చిన్న పని అయినప్పటికీ ఎంతోమందికి దాహం తీరుస్తుంది. దీనివల్ల ప్రాణానికి ఊరట కలుగుతుంది. ఏదైనా ప్రజలకు సేవ చేయాలని చిన్న ఆలోచనతోనైనా చిన్న పనైనా చేయాలనే ఆలోచనతో వింజమూరులోనే బంగ్లా సెంటర్ నందు మదర్ తెరిసా మిరాకిల్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్యామ్సన్ గౌరవాధ్యక్షులు ఈశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వింజమూరు పట్టణానికి పరిసర గ్రామాల ప్రజలు ఎన్నో పనులపై వస్తూ ఉంటారని తెలిపారు. వచ్చినవారు పనులు కాకపోగా మంచినీరు త్రాగేందుకైనా డబ్బు పెట్టాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితుల్లో ఎలాంటి చలివేంద్రాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అంతేకాకుండా పనులు చేసుకుని వచ్చే కూలీలు గాని ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులు గాని ఎండ వేడిమికి అలసట చదివినప్పుడు దగ్గరలోనే మంచినీరు దొరకడం మహాభాగ్యంగా భావిస్తారని ఆయన అన్నారు. అలాంటి భాగ్యాన్ని అందించడమే మనకు సంతోషకరమై నటువంటిదని అన్నారు. కాబట్టి ఇలాంటి చిన్న కార్యాల వల్లనే కొందరికి పెద్ద ప్రయోజనమే చేకూరుతుందని తెలిపారు మంచినీరు అందించడం మహాభాగ్యంగా భావించాలన్నారు అదే ఉద్దేశంతో శ్యాంసన్ తన మిత్ర బృందంతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామం అని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది అయినా ఆయా కూడళ్లవద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు మేలు చేసిన వారమవుతామని ఆయన అన్నారు. కాబట్టి దాతలు స్పందించి వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి పదిమందికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అసిస్టెంట్ కృష్ణమోహన్ మేనేజర్ ఎంఎస్ పిజిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ బూదాల ప్రేమదాస్ పందికి రాజేంద్ర మల్లెల తిరుమలేశు గంగపట్ల నాగరాజు మోజెష్ నాగరాజు బాలు మండల పరిషత్ సిబ్బంది సురేష్ తదితరులు ఉన్నారు.

# 8వ వార్డు వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎండిఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఇంటిటికి ప్రచార గ్రామంలో సమస్య ఏది పరిష్కారం నాది అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం 8వ వార్డులో జరుగుతున్న ఈ కార్యక్రమంలో 8వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు మొగల్ రహీమ్బేగ్ మైనారిటీ పట్టడం మాజీ వైసిపి అధ్యక్షులు మొగల్ షమ్మరహీం (మాజీ కో ఆప్షన్ నెంబర్) షేక్ పీర్ మహమ్మద్ మైనార్టీ రూరల్ మాజీ అధ్యక్షులు మరియు షేక్ పర్వీజాని (మాజీ జిల్లా మహిళా కమిటీ నాయకులు) తెలుగుదేశం పార్టీలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. 9నెలల లోని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి చేరుకుంటూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ, సుపరిపాలన అందిస్తున్నారని వారి నాయకత్వంలో కావలి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో చలివేంద్రాలు ఏర్పాటు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో అలాగే తహసిల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే ఎండలు ఎక్కువగా ఉండటం వలన గవర్నమెంట్ ఆఫీసులు వద్ద బస్సు ప్రయాణికుల కూడలి వద్ద జనసంచారం ఎక్కువ ఉన్న ప్రాంతాలలో ప్రజలకు మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఎవరు కూడా ఎండలో ఎక్కువ సమయం గడపరాదని, ఎండలలో ఎక్కువ టైం గడపటం ద్వారా వడదెబ్బ తగులే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు కూడా వీలైనంతవరకు తగినంత నీరు తీసుకోవాలని మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం చంద్రశేఖర్, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా కంచర్ల విశ్వేశ్వరరావు కృష్ణకుమారి దంపదుల కుమార్తె హర్షిని వివాహం జమ్ములపాలెంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంకి కావలి ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పట్టణంలో ముసునూరు 14వ వార్డులో జరిగిన మంద చిన్నకోటయ్య ఉత్తర క్రియాలో పాల్గొని నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కావలి పట్టణంలో ఏడవ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి వారి తల్లి కోటమ్మ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే శ్రీ లక్ష్మీ నివాసానికి చేరుకొని కోటమ్మ మృత్యానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రెండవ సారి ఎమ్మెల్సీగా..

# ప్రమాణ స్వీకారం చేసిన బీద రవిచంద్ర



**కావలి, మేజర్‌న్యూస్ :** శాసన మండలి సభ్యునిగా బీద రవిచంద్ర బుధవారం రెండవ సారి ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలోని తన కార్యాలయంలో మండలి చైర్మన్ మోషేను రవిచంద్ర వద్ద ప్రమాణ స్వీకారం చేయించి వారిని అభినందించారు. అనంతరం రవిచంద్రనువారి చాంబర్లో పలువురు కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, టిడిపి వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్. శివప్రసాద్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెళ్లకూరి శ్రీనివాసరెడ్డి, టిడిపి నెల్లూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, నేతల కన్నబాబు, బీద గిరిధర్ తదితరులు పాల్గొని, బీద దంపతులకు అభినందనలు తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవరోజు వింజమూరు అగ్నిమాపక కేంద్ర అధికారి ఎం.చంద్రమౌళి ఆధ్వర్యంలో స్థానిక బీసీ కాలనీలో కార్యక్రమం నిర్వహించారు. వంట చేస్తున్నప్పుడు గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం జరిగితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డెమో ద్వారా చేసి చూపించారు. అలాగే షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాలను ఎలా నివారించుకోవాలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ప్రధాన రహదారి యందు అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, జి.మాధవ, ప్రభాకర్, గోపి, తిరుపతి, పివి రమణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# అగ్నిప్రమాదాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అగ్నిప్రమాదాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు ఇన్‌చార్జ్ అగ్నిమాపకాధికారి కె.శ్రీనివాసరావు కోరారు. అగ్నిమాపకవారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని టిడ్కోగృహ సముదాయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వంటగ్యాస్ సిలిండర్ల ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారు సిలిండర్లతో ప్రయోగాత్మకంగా జనాలకు వివరించారు. ఈసందర్భంగా అగ్నిమాపకాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే వాములుగా వేయాలని, గడ్డివాములను నివాసగృహాలకు తప్పకుండా 60అడుగుల దూరం ఉండేలా వేసుకోవాలని, గుడిసెల మధ్యన కనీసదూరం పాటించాలని, బహింగమండలను అనుమతించరాదని, ఆ మండలనుండి నిప్పురవ్వలు ఎగిసిపడి సమీపంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, వంటపొయ్యివద్ద వంటచెరుకు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. వంటపొయ్యిని వినియోగించనవెంటనే నిప్పులను ఆర్పివేయాలని పూరిగుడిసెల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో వినియోగించుకోవాలని, గుడిసెల్లో విద్యుత్‌వైర్ల జాయింట్లు లేకుండా చూసుకోవాలని, విద్యుత్‌వైర్ల క్రింద గడ్డివాములు వేయరాదని, ఎండుగడ్డిని



వాహనాల్లో తరలించే సమయంలో విద్యుత్‌వైర్లు తగలకుండేలా వేసుకోవాలని, నివాసగృహాల్లో కిరోసిన్, డీజిల్, పెట్రోల్‌ను రక్షణలేకుండా నిల్వ ఉంచరాదని, అగ్నిప్రమాదాలు జరుగకుండేలా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమివ్వాలని శ్రీనివాసరావు కోరారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సుధాకర్‌రావు, రాజేంద్ర, రబ్బాని, ఇమ్మానియేల్, టిడ్కోగృహ సముదాయంలో నివాసాలుంటున్న ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థినీలు పీఆర్ఏ ప్రోగ్రాం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చర్ కాలేజీ తిరుపతి నందు బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ విద్య చదువుతున్న ఫైనలియర్ ఐదు మంది విద్యార్థినీలు పిఆర్ఏ ప్రోగ్రాం కార్యక్రమాన్ని చేస్తున్నారు .( గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం) బుధవారం విద్యార్థినిలు విలేకరులతో ప్రాజెక్టు వర్క్ పై విలేకరులతో మాట్లాడారు. జయ శ్రీ, రాజశ్రీ, జాహ్నవి, సనబాను, లేఖ్య విద్యార్థులు పొట్టెంపాడు గ్రామపంచాయతీ నందు ఈ కార్యక్రమాన్ని చేస్తున్నారు. వరి వేరుశనగ, వంకాయ పంటల గురించి రీసెర్చ్ చేస్తున్నారు. ఫిబ్రవరి నెల 13వ తేదీన రీసెర్చ్ ప్రారంభం కావడం జరిగింది. మే నెల 20 తేది వరకు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు తెలియజేశారు. ఆ గ్రామానికి చెందిన రైతులు పల్లం రెడ్డి జనార్దన్ రెడ్డి, ఎం.శీనయ్య, దేవి ప్రసాద్, కోదండయ్య, సుబ్రహ్మణ్యం సహకారం అందిస్తున్నారు. పిఆర్ఏ ప్రోగ్రాం లో వనరులు పటం గీసి సమగ్రంగా తెలియజేయడంతోపాటు టైమ్ లైన్, టైం ట్రెండ్ గురించి రైతులకుతెలియజేస్తున్నారు. కోఆర్డినేటర్‌గా శివ జ్యోతి, విస్తరణ విభాగానికి లోకేష్ బాబు విద్యార్థులు విలేకరులకు తెలిపారు. రైతులు వాడుతున్న క్రిమిసంహారక మందుల గురించి జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా కొంతమంది రైతులు విలేకరులతో మాట్లాడారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ స్టూడెంట్స్ చేస్తున్న పరిశోధన చాలా బాగుందన్నారు. వారికి తమ వంతు సహకారం ఇస్తున్నామని రైతులు తెలియజేశారు.

# కలుషిత త్రాగునీటితో జనాల్లో ఆందోళన

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని పలుప్రాంతాల్లో మున్సిపల్ వాటర్‌ప్లాంటు నుండి సరఫరా అయ్యే త్రాగునీరు రంగుమారి కలుషితమై సరఫరా అవుతున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. స్థానిక వాటర్‌ప్లాంటునుండి పట్టణ ప్రజలకు త్రాగునీరు సరఫరా అవుతున్న విషయం తెల్సిందేకాగా స్తానిక 4,5 వార్డుల పరిధిలో బుధవారం నీరు ఎరుపురంగులో వచ్చాయని వాగాల శ్రీహరి అనే స్వచ్చంద సంస్థ ప్రతినిధి ఆనీటిని విలేకరులకు చూపి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్లాంటు నుండి ఇదేమాదిరిగా నీరు ఎరుపురంగులో వస్తుండగా జనాలు ఆందోళనకు దిగగా సరిచేశారు. మళ్ళీ అదేమాదిరిగా నీరు కొళాయిలద్వారా సరఫరా అవుతుండగా వారంతా ఆందోళన చెందుతూ స్థానిక మున్సిపల్ ఏయికి సమాచారమిచ్చారు. ఆయన వచ్చి పరిశీలించి నీరు కలుషితమై ఉన్నాయని, ఈ నీటిని త్రాగరాదని, వెంటనే సరిచేస్తామని పేర్కొన్నారు.






ఆత్మకూరు పట్టణ ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరందించాలని 13సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి బృహత్తర త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయించారు. ఈనీరు తరచూ కలుషితమవుతుండడం జనాల్లో ఆందోళన కల్గిస్తోంది.

# ఉపాధి పనుల అవినీతిపై నియంత్రణ లేదు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పంట కాలువలలో పూడిక తీత పనులను ఓ అండ్ యం గ్రాంట్ ద్వారానే చేయాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ జల వనరుల శాఖ నెల్లూరు డిఈ అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగే ఐఏబి 600 సాగునీటి కాలువల ద్వారా 370000 ఎకరాలకు సోమశిల డ్యామ్ నుండి నీటి విడుదల నిర్ణయించనున్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు డిస్ట్రిబ్యూటర్స్‌బిమైనర్ కాల్వల పూడిక తీసే పనులను ఉపాధి హామీ పథకం కింద చేయించాలని నిర్ణయించారు. నెల్లూరు జిల్లాలో ఉపాధి పనులలో కోట్ల రూపాయలు కుంభకోణం జరిగిందని సోషల్ ఆడిట్ కమిటీ నిర్ణయించింది. రికవరీలు మాత్రం లక్షల్లోనే ఉన్నాయి. ఉపాధి పనులలో జరుగుతున్న అధికారుల నియంత్రణ లేదు. సాగునీటి కాలువల పూడిక పనులను పారదర్శకతలేని ఉపాధి హామీ పథకం ద్వారా చేయిస్తే చివరి ఆయికట్టుకు నీరందించే పరిస్థితి ఉండదు. చివరి ఆయకట్టుకు నీరు అందించడం కోసం నీటి వృధాను అరికట్టడం కోసం ఆరు కోట్ల రూపాయల పనులను ఆపరేషన్‌బిమెయింటెనెన్స్ విధానంలోనే పనులు చేయాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, సెట్టయ్య, నారాయణ యాదవ్, నీలిశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరువార్డులకు త్రాగునీటి సరఫరాకు అంతరాయం : కమిషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆరువార్డులకు గురువారం ట్యాంకు మరమ్మత్తుల కారణంగా త్రాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని స్థానిక మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని 3, 4, 5, 21, 22, 23 వార్డులకు స్థానిక తహశిల్దారు కార్యాలయ ఆవరణలోని ఈఎల్‌సిఆర్ ట్యాంకు నుండి నీటిని సరఫరా చేస్తుంటామని, అదే ట్యాంకు మరమ్మత్తులకు గురైనందున గురువారం నీటి సరఫరా నిలిపివేసి పనులు చేయిస్తామన్నారు. అందువలన ఆయా వార్డుల ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని కమీషనర్ గంగాప్రసాద్ కోరారు.

## బీడీ కార్మికులకు ఉచిత షుగర్ పరిక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 16వవార్డు పరిధిలో బుధవారం స్థానిక అపోలోక్లినికల్‌ల్యాబ్ నిర్వాహకులు షేక్ సంధాని 100మంది బీడీ కార్మికులకు షుగర్‌వ్యాధి నిర్ధారణ కర్తపరిక్షలను ఉచితంగా చేశారు. ఆత్మకూరులో బీడీ కార్మికులు, జర్నలిస్టులు, అసంఘటితరంగ కార్మికులకు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్న సంధాని 16వ వార్డు పరిధిలో నిరుపేద బీడీ కార్మికులకు ఉచితంగా రక్తపరిక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవర్గాలకు తనవంతుగా సేవలందించాలన్న లక్ష్యంగా తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వమిస్తున్నానని, తరచూ బీడీకార్మికులున్న ప్రాంతంలో తాను అక్కడికే వెళ్ళి వారికి ఉచితంగా రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. రాయితీతోనే రక్తగ్రూపు నిర్ధారణ పరిక్షలు కూడా చేస్తున్నాని సంధాని పేర్కొన్నారు. బీడీ కార్మికులు, ఇతర కార్మికులు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంధాని కోరారు. తాను తమ అపోలో క్లినికల్‌ల్యాబ్‌లో నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## నారంపేటలో రీసర్వే సన్నాహక గ్రామసభ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నారంపేటలో త్వరలో రీసర్వే ప్రక్రియ ప్రారంభం కానుండడంతో బుధవారం గ్రామంలో సన్నాహక గ్రామసభ నిర్వహించారు. ఈసభలో ఆత్మకూరు మండల తహశిల్దారు వి.సుధీర్ ప్రసంగిస్తూ ప్రభుత్వ ఆదేశానుసారం నారంపేటలో త్వరలో రీసర్వే ప్రారంభమవుతుందన్నారు. తొలుత గ్రామ సరిహద్దులు, అనంతరం ప్రభుత్వ భూములు, తదుపరి రైతుల భూములను సర్వే చేస్తామన్నారు. సర్వే నిర్వహించే విధానాలను ఆయన గ్రామస్థులకు వివరించారు. అందరూ సహకరించాలని ఆయన కోరారు. రీసర్వే ద్వారా అందరి పొలాల హద్దులను నిర్ధారిస్తామని, సంపూర్ణహక్కులు, పత్రాలు కల్పిస్తామని తహశిల్దారు సుధీర్ వివరించారు. రైతుల, గ్రామస్థుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. రీసర్వేకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈగ్రామ సభలో మండల సర్వేయర్ రాజు, విఆర్వో సాయికుమార్, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీపై తహసిల్దారు సమావేశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పెండింగ్ దశలో ఉన్నటువంటి ఈకేవైసీపై బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ స్వప్న సమీక్ష సమావేశం నిర్వహించినారు. గ్రామ రెవెన్యూ అధికారులు, రేషన్ షాపుల డీలర్లతో జరిగిన ఈ సమావేశంలో రేషన్ కార్డుదారులకు పూర్తి కావలసిన ఈకేవైసీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయించాలని తాసిల్దార్ సూచించారు. నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలని అన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాణిశ్రీ జడ్పీ హై స్కూల్‌లో శక్తి యాప్‌పై అవగాహన

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామపంచాయతీ నందు వాణిశ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శక్తి యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. మీ రక్షణ మా కర్తవ్యం అనే నినాదంతో శక్తి యాప్ పై ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలి యాప్ యొక్క పనితీరు వాటిపై అవగాహన నిర్వహించారు. అదేవిధంగా ప్రతి ఒక్క విద్యార్థి వారి తల్లిదండ్రులతో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేయించి మహిళలకు ముఖ్యంగా యాప్ పై అవగాహన కల్పించి యాప్ యొక్క ఆవశ్యకత మరియు పనితీరు గురించి వివరంగా వివరించడం జరిగింది. అలాగే స్కూలు విద్యార్థిని విద్యార్థుల దగ్గర మాదకద్రవ్యాల ను బహిష్కరిస్తున్నామని విద్యార్థుల వద్ద ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ వేణు, ఐసిడిఎస్ నెల్లూరు సిడిపిఓ కే.లక్ష్మీదేవి,




సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి, స్కూలు ప్రధానోపాధ్యాయుడు షేక్ అన్వర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీహరి, గ్రామ టిడిపి నాయకులు అన్నం సుధాకర్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నూతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ 7స్థాయి సంఘ సమావేశాలు జరుగుతాయని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.విద్యారమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు 1వ స్థాయి సంఘమైన ప్రణాళిక, ఆర్థిక విషయాల సంబంధించి పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖతో సమీక్షించడం జరుగుతుందన్నారు. 7వ స్థాయి సంఘం పనుల విషయములకు సంబంధించి జిల్లా నీటిపారుదల శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థతో సమీక్షించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు 2వ స్థాయి సంఘమైన గ్రామీణాభివృద్ధి విషయములకు సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థతో ఏపీ ఎస్పీడీసీఎల్ సంస్థతో, 3వ స్థాయి సంఘం సంబంధించి వ్యవసాయ విషయాలకు సంబంధించి జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా మత్స్యశాఖతో సమీక్షించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు 4వ స్థాయి సంఘమైన విద్యా, వైద్య ఆరోగ్యశాఖ విషయములకు సంబంధించి జిల్లా విద్యాశాఖ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సేవలు శాఖతో సమీక్షించడం జరుగుతుందన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు 5వ స్థాయి సంఘమైన స్త్రీ, శిశు సంక్షేమ విషయములకు సంబంధించి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యాభివృద్ధి కేంద్రంతో సమీక్షించడం జరుగుతుందన్నారు. 6వ స్థాయి సంఘమైన సాంఘిక సంక్షేమ విషయాలకు సంబంధించి జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం శాఖ, జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖతో సమీక్షించడం జరుగుతుందని జెడ్పిసిఇఓ తెలిపారు. స్టాండింగ్ కమిటీ సమావేశానికి సభ్యులు వీలు చూసుకొని జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

## ఈనెల 30న జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం

ఈనెల 30వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జరుగుతుందని జడ్పీ సీఈఓ విద్యారమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ, జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ 2024-25 సవరణ బడ్జెట్, 2025-26 అంచనా బడ్జెట్, అధ్యక్షుల వారి అనుమతితో, ఇతర అధికారక వ్యవహారములు పై సమీక్ష సమావేశం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సభ్యులందరూ సమావేశానికి హాజరుకావాలని, జిల్లాస్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించనందుకు నిరసనగా తాము ధర్నా చేస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, సమానపనికి సమానవేతనం చెల్లించాలని, కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని వారు నినాదాలు చేశారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఏ నాయకులు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయకుంటే తాము సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కార్మికుల సంఘ గౌరవాధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, కార్యదర్శి




జి.నాగేంద్ర, ఉపాధ్యక్షుడు ఎస్‌డి రిజ్వాన్, కార్మిక నాయకులు జి.గురవయ్య, జి.రూబిన్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



# రీ సర్వేను సద్వినియోగపరచుకోండి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ హమీద్ తెలిపారు అందులో భాగంగానే బుధవారం బుక్కాపురం పంచాయతీ చంద్రపురియా గ్రామంలో రి సర్వే కార్యక్రమాలు జరిగింది. ఈ కార్యక్రమం పై భూయజమానులకు గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామంలో 1997 ఎకరాల 86 సెంట్లు ప్రభుత్వ, పట్టా భూములను కలిగి ఉన్న అని తెలిపారు. ప్రభుత్వ నిబంధన మేరకు ద్వారా మొదటిగా గ్రామ హద్దులను ఏర్పాటు చేసి ప్రభుత్వ పట్టా భూములను తేల్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమ్రాన్ విఆర్ఓ మీరవాలి సర్వేయర్లు తిరుపతిరెడ్డి అనిల్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వేసవిదృష్ట్యా అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఇన్చార్జి ఫైల్ అధికారి అశోక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎస్టీ కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిలిండర్ నుంచి మంటలు వ్యాపించినప్పుడు మంటలను ఏ విధంగా అదుపు చేయాలో చేసి చూపించారు ప్రమాదం జరిగిన వెంటనే తనకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తల్లి దండ్రులు బడి ఈడుకలిగిన తమ బిడ్డలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గండిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.మాలకొండారెడ్డి, ఖాజా అహ్మద్, ధనమ్మ, హసీనాలు పేర్కొన్నారు. బుధవారం వారు గండిపాళెంలో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైయివేట్ ధీటుగా భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన వసతులు క్రమశిక్షణతో కల్పించారన్నారు. ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. తమబిడ్డలను గ్రామంలోని ప్రభుత్వ బడుల్లో చేర్చించాలన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని జమ్మలపాలెంలోని ఎస్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు జలదంకి మండల ఆంధ్రజ్యోతి పాత్రికేయులు కంచర్ల విశ్వేశ్వరరావు కుమార్తె హర్షిణి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆశీర్వదించారు. ఆయన వెంట కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్, జలదంకి కొండాపురం మండలాల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలతల ప్రకారం పనులు చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీలు కొలతల ప్రకారం పనులు చేసి గిట్టుబాటు కూలి పొందేలా సిబ్బంది చర్యలు చేపట్టాలని ఎంపీడీవో అప్పాజీ ఏపీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీకి పని కల్పించి కూలీల సంఖ్య పెంచాలన్నారు. సిబ్బందికి కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం అధిగమించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్రాపై అవగాహన కల్పించండి

### అదనపు కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడో శని వారం నిర్దేశించిన 'స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్రా' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణలో వారిని కూడా భాగస్వాములు చేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వైఓ నందన్ సూచించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. ఐవీఆర్ఎస్ విధానంలో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా పారిశుధ్య నిర్వహణ పనుల సంతృప్తి 70శాతం కన్నా తక్కువగా ఉన్నట్లు గుర్తించామని, దానిని మెరుగుపరిచేందుకు అందరూ కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధాన రోడ్లు, వీధుల పరిశుభ్రతలో భాగంగా ఏ ప్రాంతాన్ని అసంపూర్తిగా వదలకుండా రోడ్ల చివరి వరకు ఎండ్ టు ఎండ్ శుభ్రం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో ఫ్లోర్ పాయింట్లు అన్నవి లేకుండా పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. చెత్త సేకరణ వాహనాలు చెత్తను తరలించే సమయంలో వ్యర్థాలు రోడ్లపై పడకుండా తప్పనిసరిగా పూర్తిస్థాయిలో కప్పి ఉంచేలా జాగ్రత్త చర్యలు తీసుకునేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. భవన నిర్మాణ వ్యర్థాలు, శిథిలాలు రోడ్లపై, వీధుల వెంట లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి వాటిని తొలగించేయాలని కమిషనర్ సూచించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్‌ల మంజూరు, కొత్త లైసెన్సుల గుర్తింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఈఈ రహంతు జానీ, పొల్యూషన్ ఎన్విరాన్మెంటల్ ఈఈ అశోక్ కుమార్, హోమ్ ల్యాండ్ ఏజెన్సీ సుమన్, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలోని పార్కులన్నీ వేసవి సెలవులకు సిద్ధం చేయండి

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్దేశించిన పార్కులన్నిటిని వేసవి సెలవులకు ముందుగానే అన్ని వసతులతో సిద్ధం చేసి, చిన్నారులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్యతేజ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులతో కలిసి స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ అధికారులు, పార్కుల అభివృద్ధి కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు నగరంలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేసి చిన్నారులకు ఆట వస్తువులు, ప్రజలు వేసవికాలంలో సేద తీరే విధంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలను ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 45 పార్కులలో ఎన్ క్యాప్ నిధులతో తొలి విడతలో 23 పార్కులలో మౌలిక వసతులను కల్పించి వేగవంతంగా అభివృద్ధి పనులను పూర్తిచేసేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన పార్కులలో పచ్చదనం, వాకింగ్ ట్రాక్, పెయింటింగ్, లెవలింగ్ పనులు, ప్రహరీ గోడల నిర్మాణం, గోడలపై చిత్రాలు, వ్యాయామ పరికరాలు, చిన్నపిల్లల క్రీడా వస్తువులు, పార్కుల నేమ్ బోర్డులు తదితర సౌకర్యాలు అన్నిటిని కల్పించి, పెండింగ్ పనులతోపాటు అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు రహంతు జానీ, రఘురామ్, ఏఈలు, పార్కుల అభివృద్ధి కాంట్రాక్టర్లు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరుకు గిన్నిస్ గౌరవం

### మహిళా, చిన్నారుల ప్రతిభకు ప్రపంచ గుర్తింపు







**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆర్టీసీ కాలనీకి చెందిన ముగ్గురు ప్రతిభావంతులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి జిల్లా పేరు ప్రతిష్టాత్మకంగా నిలిపారు. ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న డి.స్వప్న (తండ్రి కృపారావు, రిటైర్డ్ పోలీస్), అలాగే చిన్నారులు దాసరి నిరీక్షణ అలియాస్ గిఫ్టీ (12), దాసరి నయన అలియాస్ ప్రిన్సీ (9) గిన్నిస్ రికార్డు సాధించారు. 2024 డిసెంబర్ 1న హైదరాబాద్లోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సంగీత ఈవెంట్‌లో, కీబోర్డ్ వాయిద్యంపై మూడు స్వరాలను కేవలం 45సెకండ్లలో ప్రదర్శించి ఈ ఘనతను సాధించారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ సంస్థ ప్రతినిధులు వారికి సర్టిఫికెట్లు అందజేశారు. స్వప్నతోపాటు అమెరికాలో నుంచి మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులు నిరీక్షణ, నయనల ప్రతిభకు మెచ్చేసిన ప్రతి ఒక్కరూ అభినందనలు తెలుపుతున్నారు. ఇలాంటి విజయాలు నెల్లూరులోని యువత, బాలబాలికలకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని జిల్లా ప్రజలు భావిస్తున్నారు.

# పొన్నవాహనంపై వేణుగోపాలుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామి వారికి ముసుగుల సేవ, పేట ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామి వారికి పొన్న వాహనంపై నగర ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థాన అర్చకులచే కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అందించినారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

### పారిశుధ్య కార్మికుల వైద్య చికిత్సకు..

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆర్థికసాయం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెంలో లారీ ఢీకొని నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగర పంచాయతి పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆర్థిక సహాయం ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు బుచ్చి పట్టణ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, టిడిపి నాయకులు టంగుటూరి మల్లారెడ్డిల సమక్షంలో పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ కౌన్సిలర్లు బెలూం మల్లారెడ్డి, చీర్ల ప్రసాద్, షేక్ రహమత్ బాషా, పుట్టా లక్ష్మి కాంతమ్మ,రాచూరి సత్యం, కత్తి నాగరాజు, శ్రీదేవి, కోటంరెడ్డి లలితమ్మ, ఇప్పగుంట సుధాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి షేక్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి చిత్రనటి నటుల సందడి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఈనెల 11న రిలీజ్ అయిన అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి సినిమా ప్రమోషన్స్ లో భాగంగా బుధవారం రెయిన్ థియేటర్ ఐరా రెస్టారెంట్ లో నటీనటులు సందడి చేశారు. చిత్ర హీరో ప్రదీప్ మాచిరాజు, హీరోయిన్ దీపికా పిల్లి, నిర్మాత సుభాష్ పోలిశెట్టి, డైరెక్టర్స్ నితిన్, భరత్ పాల్గొన్నారు. హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ.. ఆద్యంతం పూర్తి వినోద భరితంగా రూపొందిన ఈ సినిమాను ఆదరించమని, తమను ప్రోత్సహించమని సినిమా ప్రియులైన సింహపురి ప్రేక్షకులకు విజ్ఞప్తి చేసారు. రిలీజ్ అయిన అన్ని ప్రాంతాల్లో మంచి కలెక్షన్లు వచ్చాయని ఆయన వివరించారు. కుటుంబ సమేతంగా థియేటర్లకు వచ్చి నవ్వు కోళ్ల వాళ్ళ అన్న లక్ష్యంతోనే ఈ సినిమాను రూపొందించామన్నారు. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా రాధన్, సినిమాటోగ్రాఫర్‌గా బాలిరెడ్డి, మాటల రచయితగా సందీప్ బొల్ల వ్యవహరించగా తారాగణం వెన్నెల కిషోర్, గెటప్ శ్రీను, సత్య, రోహిణి, ఝాన్సీ తదితరులు నటించారు.

# మండల సభలో శాఖల వారీగా సమీక్ష



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ శాఖల వారీగా అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ గండవరం సుగుణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనేక అంశాల పైన అధికారులు సమగ్ర నివేదికను తెలియపరిచారు. ప్రభుత్వ శాఖల్లో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. పంటపాలెం గ్రామ సర్పంచి అలపాక శ్రీనివాసులు కొన్ని విషయాలను అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. గిరిజనులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని కల్పించాలని అవసరమైన జాబ్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేకపోయినారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు మధ్య సమన్వయం లేనందువల్ల ఈ పరిస్థితి వచ్చిందని సర్పంచ్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, గ్రామ విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలరైతు విభాగం అధ్యక్షులుగా శివకుమార్ రెడ్డి



**అభినందనలు తెలిపిన ప్రసన్న మావులూరు బట్టేపాటి**

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం వైస్సాసీపీ రైతు విభాగం అధ్యాక్షులుగా వరుసగా 2వ సారి నామినేట్ అయిన గూడూరు శివ కుమార్ రెడ్డికి అభినందనలు తెలియచేసిన మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, వైసిపి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి. గూడూరు శివకుమార్ రెడ్డి సౌమ్యుడు, మర్యాద, గౌరవం, గుణవంతుడుగా రాణిస్తూ రైతులతో సఖ్యతగా ఉంటూ తనదైన శైలిలో రాణిస్తున్నారనె చెప్పాలి. పార్టీ పరంగా కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పెద్దలను అలాగే పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ముందుకు వెళుతున్న వ్యక్తిగాకూడా శివకుమార్ రెడ్డిని చెప్పవచ్చును. ఆయనకి రెండవసారి పదవి లభించడం పట్ల గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పలువురు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా గూడూరు శివకుమార్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండలం వైసిపి కన్వీనర్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, నాయకులు బట్టేపాటి నరేందర్ రెడ్డి, రూప్ కుమార్ రెడ్డి, గంగపట్నం -పల్లిపాలెం గ్రామ నాయకులు సిగినం. సుబ్రహ్మణ్యం, అంగ. పకీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పార్క్‌లో జిమ్మును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందులో భాగంగా బుధవారం 8వ వార్డులో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివేకానంద పార్కును పరిశీలించి, అక్కడ జిమ్మును ప్రారంభించారు. అలాగే వార్డులు రెండు చోట్ల తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని కాలుష్యం లేని కలుషితం లేని వాతావరణంలో ఉండడానికి పారిశుద్ధ్యానికి పెద్ద పేట వేస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డుని పరిశీలించి అక్కడ సమస్యలు స్వయంగా తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, వార్డు ఇన్‌చార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రోన్ టెక్నాలజీని రైతులందరు అందిపుచ్చుకోవాలి : జేసీ కార్తిక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీని రైతులు అందిపుచ్చుకోవాలని జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్ల వినియోగం-ఉపయోగాలపై జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ.. అన్నదాతలకు వ్యయప్రయాసలు లేకుండా తక్కువ ఖర్చుతో మెరుగైన ఆదాయం పొందేందుకు అనేక నూతన శాస్త్ర, సాంకేతిక పద్దతులు అందుబాటులోకి వస్తున్నట్లు చెప్పారు. అందులో భాగమే ఈ కిసాన్ డ్రోన్ల వినియోగం అని జేసీ అన్నారు. ఈ డ్రోన్లను వినియోగించి పురుగుల మందులను పిచికారీ చేయడం వలన శ్రమ, ఖర్చు రెండూ తగ్గుతాయని, రైతుకు అన్నివిధాల ఉపయోగకరంగా వుంటుందని వివరించారు. ఒక్కొక్క డ్రోన్ ఖరీదు రూ.10:లక్షలు కాగా 80శాతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు. బ్యాంకులు రుణ సదుపాయం కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఎంపిక చేసిన కంపెనీల ప్రతినిధులు డ్రోన్లను రైతులకు అందించి, డ్రోన్ వినియోగంపై శిక్షణ కూడా ఇస్తారన్నారు. రైతులందరూ ఐదుగురు చొప్పున గ్రూపుగా ఏర్పడి ఈ డ్రోన్‌ను పొంది వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులతో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 41 రైతు సంఘాలకు ఈ డ్రోన్లు అందించేందుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. వరిసాగు, ఉద్యానపంటల సాగు ఎక్కువగా వున్న ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ డ్రోన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రూపులోని ఐదుగురిలో మంచి నైపుణ్యం, విద్యార్హత గల వ్యక్తిని డ్రోన్ పైలెట్‌గా ఎంపిక చేసి డ్రోన్ వినియోగంపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 11 గ్రూపులకు సంబంధించి ఆపరేటర్లకు డ్రోన్ పైలట్ శిక్షణ పూర్తి చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క గ్రూపులో ఇద్దరిని కన్వీనర్, కోకన్వీనర్‌గా నియమించి బ్యాంకు ఖాతాలు ప్రారంభించి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులందరూ ఈ డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత సులభతరం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. తొలుత డ్రోన్ కంపెనీల ప్రతినిధులు ప్రత్యక్షంగా డ్రోన్లను చూపించి, వాటి పనితీరు, బ్యాటరీల చార్జింగ్, సాంకేతిక పరిజ్ఞానం మొదల్కైన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్, వ్యవసాయశాఖ ఎడిలు శేషగిరి, నర్సోజిరావు, టెక్నికల్ ఎవో మంజుల, డ్రోన్ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రసన్న కుమార్ రెడ్డికి అభినందనల వెల్లువ

● అభిమానాన్ని చాటుకున్న నాయకులు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పిఏస్) మెంబర్‌గా నియమించిన సందర్భంగా నెల్లూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసిన పల్లిపాలెం ఎంపిటిసి తంబు గంగమ్మ, గంగపట్నం, పల్లిపాలెం నాయకులు. దీంతో ప్రసన్న కుమార్ రెడ్డి నివాసం ఆవరణలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైసిపి ఇందుకూరుపేట మండలం కన్వీనర్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, డిఎల్‌డిఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, తంబు వెంకటేశ్వర్లు, సిగినం సుబ్రహ్మణ్యం, అంగ ఫకీరయ్య, మారు బోయిన సంతోష్ గౌడ్, దండిగుంట ఫణీంద్ర నాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అర్హులైన ఎస్సీ లబ్ధిదారుల నుంచి ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలానికి 15 యూనిట్లు మంజూరు అన్నారు. అర్హులైన వారు వచ్చే నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అర్హులైన ఎస్సీ లబ్ధిదారుల నుంచి ఓబి ఎంఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలానికి 15 యూనిట్లు మంజూరు అన్నారు. అర్హులైన వారు వచ్చే నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు

## పాఠశాలలో తిథి భోజన కార్యక్రమం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దుర్గంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాఫర్ అహ్మద్ బుధవారం విద్యార్థులకు తిదిభోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు షేక్ మస్తాన్వలి తోట శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో వారంలో ఒక రోజు తిథి భోజనం అందించేలా దాతలు ముందుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులకు అభ్యసన పట్టణ సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బాల కేస వులు మాలకొండయ్య ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి సిఆర్‌ఎంటిసిలు పాల్గొన్నారు.

## బురద జల్లే పద్ధతులు మానుకోండి : టీడీపీ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం టిడిపి నాయకుడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు చిలకపాటి వెంకటేశ్వర్లు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కొందరు పెయిడ్ వ్యక్తులకు డబ్బులు ఇచ్చి సోషల్ మీడియాలో టిడిపి నాయకులపై పిచ్చి రాతలు రాయిస్తూ ఆయనకు నచ్చని వ్యక్తులపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత శాసనసభ్యుడు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాడని అలాంటి వ్యక్తిని విమర్శించడం సరైన పద్ధతి కాదని అన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోనీ దగదర్తి ఎయిర్పోర్ట్ భూములలో కావలి రుద్రకోటలో బోగోలు మండలం తిప్ప గ్రామంలో అక్రమ గ్రావెల్ మాఫియా చేసింది.